జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

NIZAMABAD EDITION

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ 13 శుక్రవారం, నవంబర్ 2026 సంపుటి:17 సంచిక :284 వెల:రూ.1/- పేజీలు : 08

RNI No. TELTEL/2010/35558

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## అప్పుల భారం ఉన్నా సంక్షేమ పథకాల

# అమలు ఆగదు

## - ఎమ్మెల్యే భూపతి రెడ్డి


### - ఇందల్వాయిలో లబ్ధిదారులకు 'చేయూత' పింఛన్ పత్రాల పంపిణీ

### - ఎంపీ అరవింద్, బీఆర్ఎస్ నేతల తీరుపై రూరల్ ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు

**ఇందల్వాయి, నవంబర్ 12, (ప్రజా జ్యోతి ):**

గత ప్రభుత్వం చేసిన అప్పుల ఊబిలో తెలంగాణ రాష్ట్రం కూరుకుపోయి ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, 'చేయూత' పథకం కింద కొత్తగా మంజూరైన అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.

మిగతా 2లో...



## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మున్నూరు కాపు సంఘం ప్రతినిధుల కృతజ్ఞతలు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :

మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడంపై సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సామాజిక వర్గ ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం సామాజిక వర్గ అభ్యున్నతికి,సంఘటిత శక్తికి కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, రాంభూపాల్,నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రత్నాకర్, కార్పొరేటర్ ఎర్రం గంగాధర్, గోపికృష్ణ, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**ఆర్మూర్, (ప్రజాజ్యోతి) నవంబర్ 12:**

ఆర్మూర్ నియోజవర్గ ఎమ్మెల్యే నిజామాబాద్ మున్సిపల్ పరిధిలోని మాణిక్ బండర్ లో 20 లక్షలతో నిర్మిస్తున్న సిసి డ్రైనేజీ పనులను మేయర్ తో కలిసి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజామాబాద్ కు 200 కోట్లు కేటాయించాలని కొడంగల్ కు కేటాయించినట్లే నిజామాబాద్ కూడా కేటాయించాలని వేడుకుంటున్నానని, డిమాండ్ చేస్తున్నానని ప్రార్థిస్తున్నానని మూడు విధాలుగా తెలుపుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపల్ శివారు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగడం లేదని మున్సిపల్ అధికారులు దానిని చూడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 2వ కార్పొరేటర్ మోహన్, బిజెపి మండల అధ్యక్షురాలు మమత, శివలాల్, శ్రీనాథ్, మామిడిపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా

## మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

- లింగాయపల్లిలో విషాద కుటుంబానికి భరోసా.
- . రూ.10 వేల ఆర్థిక సాయంతో పాటు క్వింటాల్ బియ్యం అందజేత
- కష్టకాలంలో బాధితుల పక్షాన నిలవడమే నిజమైన నాయకత్వం.. కుటుంబ సభ్యులకు మనోధైర్యం


02

## నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

02

# అప్పుల భారం ఉన్నా సంక్షేమ పథకాల అమలు ఆగదు - ఎమ్మెల్యే భూపతి రెడ్డి

మొదటిపేజీ తరువాయి




### ప్రతిపక్షాల విమర్శలపై స్పందన

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా, పేదలకు అందాల్సిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రభుత్వం నిలిపివేయడం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం రాజకీయ లబ్ధి కోసం ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

### పసుపు బోర్డు పేరుకే పరిమితం: ఎంపీ అరవింద్‌పై ఆరోపణలు

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పనితీరుపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తన సుదీర్ఘ పదవీకాలంలో ఎంపీ అరవింద్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించింది శూన్యమని ఆరోపించారు. పసుపు రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డు విషయంలో కేవలం బోర్డు ప్రకటనకే పరిమితమయ్యారని, రైతులకు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆయన విమర్శించారు. అలాగే, మాధవ్ నగర్ ఆర్ఓబీ (=వాదీ) నిర్మాణం విషయంలో ఎంపీ అనుసరిస్తున్న తీరు ప్రజలను మోసం చేసే విధంగా ఉందని భూపతి రెడ్డి వ్యాఖ్యానించారు.

### కరువుపై బీఆర్ఎస్ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారు

అనంతరం బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వ్యాఖ్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా 'ఎల్ నినో' ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉంటే, రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనంతరావు, తాసిల్దార్ జి. బాలయ్య, ఎస్సై సుమలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతాల కిషన్, మాజీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, స్థానిక సర్పంచ్ దిలీప్, ఇందల్వాయి సర్పంచ్ లోకాని గంగమని గంగారాం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్ నాయక్, సర్పంచులు సుజాత, శ్రీనివాస్,రాజు నాయక్, కన్నె రాజేందర్, సాయి కృష్ణ, మౌనిక,ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త ఆసరా పెన్షన్లతో పేదలకు ఆర్థిక భరోసా

**సాలూర:**

మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో గురువారం నూతనంగా ఎంపికైన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఆసరా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేస్తోందన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారికి పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 20,555 మంది కొత్త పెన్షన్ లబ్ధిదారులను ఎంపిక చేయగా, సాలూర మండలంలో 429 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. మండలంలో ఇప్పటికే 2,960 మంది లబ్ధిదారులకు ప్రతినెలా రూ.71.52 లక్షల పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భుజంగరావు, పీడీ సాయన్న, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, ఏఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు, తహసీల్దార్ అజ్మత్ నవాజ్, ఎంపీడీవో నరసయ్య,సర్పంచులు,సాలూర సర్పంచ్ సభ్యురాలు లావణ్య రవి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి. ఖాజాపూర్ అనిల్. అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు



# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**లింగాయపల్లిలో విషాద కుటుంబానికి భరోసా.**

**. రూ.10 వేల ఆర్థిక సాయంతో పాటు క్వింటాల్ బియ్యం అందజేత**

**కష్టకాలంలో బాధితుల పక్షాన నిలవడమే నిజమైన నాయకత్వం..**

**కుటుంబ సభ్యులకు మనోధైర్యం**

**కామారెడ్డి రూరల్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి)**





ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, కష్టకాలంలో బాధితుల కన్నీళ్లు తుడవడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గంప గోవర్ధన్ చాటిచెప్పారు. కుటుంబంలో చోటుచేసుకున్న విషాదంతో తీవ్ర దుఃఖంలో ఉన్న బాధితులను స్వయంగా పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, ఆపద సమయంలో అండగా నిలిచే నాయకుడిగా మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. కామారెడ్డి మండలం లింగాయపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి మల్లేశం కుటుంబంలో ఇటీవల ప్రమాదవశాత్తు సోమిశెట్టి రజిత మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గురువారం లింగాయపల్లి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మల్లేశం కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి బాధలో పాలుపంచుకున్నారు. మృతురాలి మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో అధైర్యపడవద్దని, తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

### బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం

కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గంప గోవర్ధన్ కేవలం పరామర్శకే పరిమితం కాకుండా తక్షణ సహాయంగా రూ.10 వేల నగదును అందజేశారు. అంతేకాకుండా కుటుంబానికి నిత్యావసరాల కోసం ఒక క్వింటాల్ బియ్యాన్ని అందించి ఆదుకున్నారు. ఆపద సమయంలో అందించిన ఈ సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవాలనే మానవీయ దృక్పథంతో ఆయన చేసిన సహాయాన్ని పలువురు అభినందించారు.

### ప్రజల కష్టాల్లో భాగస్వామిగా గంప గోవర్ధన్

ప్రజాప్రతినిధిగా ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం గొప్ప నాయకత్వ లక్షణమని ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, ఆర్థికంగా చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. తమ కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలిచి, ధైర్యం చెప్పడంతో పాటు ఆర్థిక సహాయం అందించిన గంప గోవర్ధన్‌కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### పలువురు బీఆర్ఎస్ నాయకుల హాజరు

ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి గూడెం బాలరాజ్, బోరెడ్డి అంజల్ రెడ్డి, పాత హన్మాండ్లు, కాసర్ల స్వామి, కుంభాల రవి యాదవ్, గేరిగంటి లక్ష్మీనారాయణ, మీర్జా హఫీజ్ బేగ్, చెలిమెల భాను, మినుకూరి రాంరెడ్డి, దేమే రవి, సోమిశెట్టి స్వామి, వినయ్ కుమార్, తోట రమేష్, శ్రీను, క్యాసంపల్లి సర్పంచ్ అడప శ్యామ్, కోటాలపల్లి సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్, శబ్దిపూర్ హరీష్ రెడ్డి, లింగాయపల్లి మాజీ సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ బాలయ్య, కొట్టూరి జగదీశ్వర్, ఇస్రోజీవాడి ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గర్గుల్ ఉప సర్పంచ్ గుంటికాడి ప్రవీణ్, మనోజ్, అభి, జీవన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాలమల్లు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వినయ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాలతో కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ

**ఆర్మూర్, ( ప్రజా జ్యోతి) నవంబర్ 12:**

ఆర్మూర్ పట్టణం ఆరో వార్డులో కొండ ప్రవళిక తల్లి కొండ ఉమా నర్సా గౌడ్ గారికి కల్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేసిన 6వ వార్డు కౌన్సిలర్ షేర్ల మమత గంగాధర్ గౌడ్ ఈ సందర్భంగా రేవంతన్న ప్రభుత్వానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కళ్యాణ లక్ష్మి చెక్కు లబ్ధిదారులు రేవంతన్నను మరియు కాంగ్రెస్ పార్టీని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డిని తాము బతికున్నంత వరకు గుర్తు చేసుకుంటామని వారు మీడియా సందర్భంగా తెలిపారు.



మొదటిపేజీ తరువాయి

# నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :**

వినాయక్ నగర్ పరిధిలోని 33/11 కెవి సబ్ స్టేషన్, 11 కేవీ వినాయక నగర్ 2 ఫీడర్స్ టవర్స్ పనులు చేయడానికి అవసరమైన నిర్వహణ పనులు చేపట్టనున్నందున శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏడిఈ ఓపీ టౌన్ -3 వినోద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి లేడీ మేయర్ రోడ్డు, 5 చేతుల పోచమ్మ ఆలయం, అగర్వాల్ హాస్పిటల్, ఎలేట్ ఎంపోరియం, వెస్ట్ సైడ్ షాప్,శివాలయం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, ముందస్తు ఏర్పాట్లు చేసుకుని, విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.

## ఇందల్వాయి మండలంలో 348 మందికి నూతన పింఛన్లు మంజూరు

**అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు: ఎంపీడీవో అనంతరావు**



ఇందల్వాయి:( ప్రజా జ్యోతి) నవంబర్. 12

ఇందల్వాయి మండలంలోని నూతన గ్రామపంచాయతీలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన 348 మందికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి చొరవతో నూతన పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీవో అనంతరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ.. మండలంలో మొత్తం 348 మందికి పింఛన్లు మంజూరు కాగా, వారిలో 196 మంది వితంతువులు, 52 మంది ఒంటరి మహిళలు, 95 మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. మిగిలిన అర్హులైన వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ల మంజూరు ప్రక్రియను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంకా పింఛన్లు మంజూరు కాని అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పింఛన్లు అందేలా కృషి చేస్తామని ఎంపీడీవో అనంతరావు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పింఛన్ల మంజూరు ప్రక్రియను దశలవారీగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.



## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు హాస కొత్తూరు విద్యార్థిని ఎంపిక

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ 12:

కమ్మర్‌పల్లి మండలం హాస కొత్తూరు ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని మంద ప్రతిభ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆమెను సెలెక్టర్లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పాఠశాల పీడీ మాధురి తెలిపారు.ఈ నెల 13 నుంచి మూడు రోజుల పాటు మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ జిల్లా జట్టు తరఫున పాల్గొననుంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభను ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ, పీడీ మాధురి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొంటూ, పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కమ్మర్‌పల్లి బైపాస్ వైపు గ్రీన్‌ఫీల్డ్ హైవే మార్కింగ్‌లు!

**భీమ్‌గల్ రహదారిపై గుర్తింపు పనులు..**

**పెర్కిట్ నుంచి జగదల్‌పూర్ వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి**

కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) నవంబర్ - 12 :

పెర్కిట్ నుంచి జగదల్‌పూర్ వరకు ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించి క్షేత్రస్థాయిలో గుర్తింపు పనులు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగా భీమ్‌గల్ రహదారిపై కమ్మర్‌పల్లి సమీపంలో పసుపు రంగుతో జాతీయ రహదారికి సంబంధించిన మార్కింగ్‌లు వేయడం స్థానికంగా ఆసక్తిని కలిగిస్తోంది. ఈ మార్కింగ్‌లు కమ్మర్‌పల్లి బైపాస్ మార్గానికి సంబంధించినవిగా తెలుస్తోంది.ప్రస్తుతం కమ్మర్‌పల్లి గ్రామం మధ్య నుంచే జాతీయ రహదారి కొనసాగుతోంది. దీంతో గ్రామంలోని ప్రధాన రహదారిపై నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. ముఖ్యంగా భారీ వాహనాలు గ్రామం గుండా ప్రయాణించడంతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే పరిస్థితులు ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భాగంగా కమ్మర్‌పల్లి బైపాస్ మార్గం ఏర్పాటు కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

**బైపాస్ ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం!**

కమ్మర్‌పల్లి వెలుపల నుంచి బైపాస్ రహదారి అందుబాటులోకి వస్తే భారీ వాహనాలు గ్రామంలోకి ప్రవేశించాల్సిన అవసరం ఉండదు. దీంతో గ్రామంలోని ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ తగ్గడంతో పాటు ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి. రోడ్డు ప్రమాదాల ముప్పు తగ్గే అవకాశం కూడా ఉంది.

**రవాణా రంగానికి మరింత ఊతం**

పెర్కిట్ నుంచి జగదల్‌పూర్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తయితే ఉత్తర తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వ్యాపార కార్యకలాపాలు, పారిశ్రామిక అభివృద్ధికి ఈ రహదారి ఉపయోగపడనుంది. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు వాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది.భీమ్‌గల్ రహదారిపై కనిపిస్తున్న మార్కింగ్‌లతో బైపాస్ నిర్మాణంపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. అయితే హైవే అలైన్‌మెంట్, భూసేకరణ, నిర్మాణ పనుల ప్రారంభం తదితర అంశాలపై సంబంధిత అధికారులు అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది.




**సుమారు 240 ఫీట్ల వెడల్పుతో మార్కింగ్**

కమ్మర్‌పల్లి బైపాస్ మీదుగా వెళ్లనున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం అధికారులు సుమారు 240 ఫీట్ల వెడల్పుతో మార్కింగ్ చేపట్టారు. రహదారి నిర్మాణానికి సంబంధించి భూముల విస్తీర్ణాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా ఈ మార్కింగ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో హైవే నిర్మాణానికి సంబంధించిన పనులపై స్థానికంగా చర్చ మొదలైంది.

## పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం.. అర్హులకు పింఛన్లు మంజూరు

### - గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తాం: సర్పంచ్ సంగీత దిలీప్

ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) నవంబర్. 12

ఇందల్వాయి మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో పేదలు, నిరుపేదలు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ అర్హులకు పింఛన్లు మంజూరు చేసిందని గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని పేదరికాన్ని రూపుమాపి ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. పేదింటి ప్రజలు సొంత ఇంటి కలను నెరవేర్చుకునేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా గ్రామపంచాయతీకి సొంత భవనం నిర్మించాల్సిన అవసరాన్ని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారంతో నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ సంగీత దిలీప్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.




## గిరిజనుల హక్కుల పరిరక్షణకు భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12

(ప్రజా జ్యోతి)

చిరస్మరణీయం నవంబర్ 15న జనజాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నవంబర్ 15న భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జనజాతీయ గౌరవ దినోత్సవ వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జనజాతీయ గౌరవ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యసాహసాలతో పోరాడిన భగవాన్ బిర్సా ముండా సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. 1875 నవంబర్ 15న జార్ఖండ్‌లోని ముండా గిరిజన కుటుంబంలో జన్మించిన బిర్సా ముండా గిరిజనుల భూమి హక్కులు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 15న జనజాతీయ గౌరవ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనజాతీయ గౌరవ దినోత్సవంలో భాగంగా నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు రూపొందించిన కార్యక్రమాల ప్రణాళికను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన నాయకుల పాత్రను ప్రజలకు తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లావ్యాప్తంగా గిరిజన విద్యార్థులు, యువతలో ప్రతిభను వెలికితీసేలా క్విజ్, క్రీడా పోటీలు, సంప్రదాయ హస్తకళల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గిరిజన సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో కూడా వేడుకలను ఘనంగా నిర్వహించి, విద్యార్థులకు బిర్సా ముండా జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తి గురించి తెలియజేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. నవంబర్ 15న జరిగే ప్రధాన వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

**వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన గిరిజన యువతకు ఘన సన్మానం**

జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి విశేష విజయాలు సాధించిన గిరిజన యువతను జిల్లా కలెక్టర్ అభినందించారు. గాంధారి మండలానికి చెందిన బాబ్లీ అనే విద్యార్థిని గిరిజన గురుకుల విద్యాసంస్థలో విద్యనభ్యసించి హిమాచల్ ప్రదేశ్‌లో 6 వేల మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించడం గొప్ప విజయమని ప్రశంసించారు.
అదేవిధంగా దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించి ప్రస్తుతం భారత సైన్యంలో సేవలందిస్తున్న సుబేదార్ రవీందర్‌ను, పారా క్లైంబింగ్‌తో పాటు యోగాలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో స్వర్ణ పతకాలు సాధించిన ఖుషిని అభినందించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది.గిరిజనుల హక్కుల పరిరక్షణకు భారత రాజ్యాంగం ప్రత్యేక రక్షణలు, రిజర్వేషన్లు కల్పించిందని, రాజకీయ రంగంలోనూ గిరిజనులకు తగిన ప్రాధాన్యత కల్పించిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ ప్రతిభ కనబరుస్తూ మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. గిరిజన విద్యార్థులు, యువత తమలోని ప్రతిభను గుర్తించి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సాగు భూమి సంరక్షణ కార్యక్రమం

### - కేత్ బచావో అభియాన్ - ఏవో భాను శ్రీ, ఏఈఓ శిల్ప

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

నేల ఆరోగ్య పరిరక్షణ, భూసారాన్ని పెంపొందించడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం లక్ష్యంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో 'ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ మాట్లాడుతూ...! రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి భూసార పరీక్షలు చేయించుకొని, వాటి ఫలితాల ఆధారంగా సమతుల్యంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వాడకుండా, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు, నేలలో సేంద్రియ కర్బనం పెంచడం, పంట మార్పిడి పద్ధతులు పాటించడం, నేలలోని పోషకాలను సమతుల్యంగా నిర్వహించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, దీర్ఘకాలంలో అధిక దిగుబడులు సాధించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయ విస్తీర్ణాధికారి శిల్ప మాట్లాడుతూ..! వరి పంట కోతల అనంతరం పంటల అవశేషాలను తగలబెట్టకూడదని, వాటిని నేలలో కలియ దున్నడం ద్వారా భూసారం, నేలలోని సేంద్రియ పదార్థాలను పెంపొందించుకోవచ్చని తెలపడం జరిగింది. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని మిత్ర పురుగులు మరియు సూక్ష్మజీవులు నశించి పంట దిగుబడి తగ్గుతుందని వివరించడం జరిగింది. ప్రతి సీజన్ ఒకే రకమైన పంట కాకుండా పంటల వైవిధ్యత కి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్యంగా కూరగాయలు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు మరియు ఆరుతడి పంటలు సాగును ప్రోత్సహించుకోవాలని తెలిపారు. రైతుల అవసరానికి మించి రసాయనిక ఎరువులు వాడకుండా సిఫారసు చేసిన మోతాదులోనే ఎరువులను వాడాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ, అన్నారం సర్పంచ్ లత శ్రీనివాస్, ఉప సర్పంచ్ దయానంద్, ఏఈఓ శిల్ప, రైతులు నరేందర్ రెడ్డి, గంగారెడ్డి, తిరుపతి రెడ్డి, కిషన్, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి, పంగ రాజం, అంబిర్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

## - ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

ఇందల్వాయి( ప్రజా జ్యోతి)
నవంబర్. 12

ఇందల్వాయి మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో క్లస్టర్ లెవెల్ కల్చరల్ ఫెస్ట్ ప్రారంభించారుపాఠశాల అభివృద్ధికి రూ.6 కోట్లు, ప్రాంత అభివృద్ధికి రూ.11 కోట్లు కేటాయింపు విద్యార్థుల కోసం నాలుగు ఎకరాల్లో క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తా విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా తదితర అన్ని రంగాల్లో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని అంశాలకే పరిమితం కాకుండా సమాజంతో మమేకమై తమలోని ప్రతిభను వెలికితీసుకోవాలని సూచించారు.గురువారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన క్లస్టర్ లెవెల్ కల్చరల్ ఫెస్ట్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు



విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. సాంస్కృతిక, సాహిత్య, క్రీడా రంగాల్లో నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.




ఏకలవ్య పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం, ఇతర మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం రూ.6 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా పాఠశాల నుంచి మాక్లూర్ తండా వరకు రహదారి నిర్మాణంతో పాటు ఈ ప్రాంతంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం మరో రూ.11 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. వీటిలో కొన్ని పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది విజ్ఞప్తి మేరకు విద్యార్థులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించేందుకు నాలుగు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను పరిశీలించి, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు విద్యలోనే కాకుండా కళలు, సంస్కృతి, క్రీడలు, సామాజిక సేవ వంటి వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగీత దిలీప్ పాఠశాల ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీకే తండాలో కొత్తగా 9 మందికి పింఛన్లు మంజూరు

ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి )నవంబర్ 12:

ఇందల్వాయి మండలంలోని జీకే తండా గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా తొమ్మిది మందికి పింఛన్లు మంజూరయ్యాయని గ్రామ సర్పంచ్ శిరీష మహిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మహిపాల్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలని, ఒంటరి మహిళలకు పింఛన్లు అందించాలని, దివ్యాంగులకు పింఛన్ల ద్వారా భరోసా కల్పించాలని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించి, పేదరికం నుంచి బయటపడేలా చేయాలన్నదే ఎమ్మెల్యే లక్ష్యమని ఆమె వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శిరీష మహిపాల్ సూచించారు.



# తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12

(ప్రజా జ్యోతి)

జిల్లాలో వి.బి.జి. రామ్ జి పథకం పనుల పురోగతి, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, నీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను గుర్తించి తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లను పూర్తి చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణ దశల వారీగా పురోగతిని సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వి.బి.జి. రామ్ జి పథకం కింద చేపడుతున్న పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతం చేయాలని, కూలీలకు ఉపాధి కల్పించేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కల్లుగీత కార్మికుల కుటుంబాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు ఆపాలి

కోటగిరి, నవంబర్ 12, ప్రజా జ్యోతి.

కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివార్ల సంఘం ఆధ్వర్యంలో కోటగిరి సహకార సంఘం ఈత వనంలో గీత పనివార్ల సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం శుక్రవారం చేపట్టడం జరిగింది. ఈరోజు నుంచి గ్రామ గ్రామాలలో ఈత వనంలోకి వెళ్లి కల్లుగీత కార్మికుల నుండి సభ్యత్వం కార్యక్రమం చేపడతామని తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ విఠల్ గౌడ్ పిలుపునిచ్చారు కల్లుగీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం గీతా పని వారుల సంఘం అని అన్నారు కామ్రేడ్ ధర్మ భిక్షం స్థాపించిన సంఘం వారి ఆశల మేరకు సంఘం కొనసాగుతుందని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు గీత కార్మికుల కుటుంబాల పై కక్ష సాదింపులు చేస్తుందని కల్తీ పేరట కళ్ళును రద్దు చేసే కుట్ర పన్నుతుందని అందులోనే భాగంగా కళ్ళు దుకాణాలపై దాడులు కొనసాగుతున్నాయని ప్రభుత్వం మద్యం అమ్మకాల కోసం గీత కార్మికుల కుటుంబాలను రోడ్డు పాలు చేస్తుందని అన్నారు నార్కోటెక్ ఈగల్ టీం అని గీత కార్మికులకు భయాందోళన గురి చేస్తున్నారని అక్రమ కేసులు చేస్తూ జైలు పాలు చేస్తున్నారని మరి గ్రామ గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగి యువత మద్యం తాగి బానిసలు అవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు ఇప్పటికైనా కల్లుగీత కార్మికుల కుటుంబాలపై కక్ష సాధింపులు ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని గీత వృత్తి పైన రాష్ట్రంలో పది లక్షల 10 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాయని గౌడ కులస్తులు ఐక్యమై ఉద్యమించి ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్, ఆర్ రమేష్ గౌడ్ ,డి నారా గౌడ్ ,డి రామా గౌడ్, కల్లుగీత కార్మికులు పి రాజా గౌడ్, ఎం ప్రకాష్ .

# గోవింద్ పేట్ లోబైబిల్ కాలేజ్ ప్రారంభోత్సవం

ప్రజా జ్యోతి నవంబర్ 12

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్ గ్రామంలో గల రాక్ చర్చ్ నందు బైబిల్ కాలేజ్ ప్రారంభించబడినది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల తెలంగాణ డైరెక్టర్ గారైన రెవరెండ్ డాక్టర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ బైబిల్ ప్రొఫెసర్ రచయిత అయినటువంటి జోషి లీలన్ రెడ్డి స్థాపించిన ఇండియా తియాలోజికల్ సెమినరీ బైబిల్ కాలేజ్ గత కొన్ని సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతూ ఉంది. ఇప్పటివరకు 89 బ్యాచులు ముగించుకున్నదని తెలిపారు. మరియు స్థానిక గోవింద్ పెట్ బ్రాంచ్ నందు ఐదు బ్యాచులు ముగించుకొని నేడు మరొక నూతన బ్యాచ్ బైబిల్ నూతన నిబంధనలో మాస్టర్స్ థియలోజి (వీ.ష్ట్ర చీ) తరగతులను ప్రారంభించడం జరిగింది అని తెలియజేశారు కార్యక్రమంలో ఐటిఎస్ సీనియర్ ఫ్యాకల్టీ అయిన రెవరెండ్ పాల్ నెల్లిపూడి పోలవరం జిల్లా నుండి వచ్చారు వారు మాట్లాడుతూ ఒకప్పుడు బైబిల్ ట్రైనింగ్ చేయాలంటే బెంగళూరు హైదరాబాద్ కలకత్తా వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి చదవవలసి వచ్చేది కానీ నేడు అందుబాటులో ఉండటం చాలా గొప్ప విషయం కావున స్థానిక సంయుక్త నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాల వారు ప్రతి నెల రెండు రోజుల చొప్పున రెండు సంవత్సరాలుగా నిర్వహించబడే ఇట్టి తరగతులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. స్థానిక రిజిస్టర్ రెవరెండ్ డాక్టర్ దార్ల అశోక్ దైవ చిత్తం మాట్లాడుతూ భారతదేశానికి క్రైస్తవ మిషనరీలు ఎంతో గొప్ప సేవలు అందించి దేశాభివృద్ధిలో సామాజిక సేవా రంగంలో ఎంతో గొప్ప కృషి చేశారని అన్నారు. మరియు నేడు క్రైస్తవ సమాజం సరియైన బైబిల్ అవగాహన లేకపోవడం వలననే పరిచర్యలు సరిగా చేయలేకపోతున్నామని వాపోయారు. క్రైస్తవులు సామాజిక మరియు ఆధ్యాత్మిక సేవలు క్రమబద్ధంగా బైబిల్ అనుసారంగా చేయగలిగితే సమాజంలో ఎలాంటి ఆటంకాలు, అభ్యంతరాలు ఉండవని అలా బైబిల్ ని పాటించకుండా చేస్తున్న బోధనలు నేడు ఇతరులకు అభ్యంతరకరముగా ఉంటున్నాయని అందుకే ప్రతి పాస్టర్ మరియు బైబిల్ బోధకులు అందరూ క్రమబద్ధమైన బైబిల్ అధ్యయనం చేయాలని అందుకుగాను ఇండియా తియలాజికల్ సెమినరీ ఏర్పర్చిన



ఇట్టి బైబిల్ కాలేజీని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో అతిథులుగా పాలు పొందిన రెవరెండ్ డాక్టర్ మోహన్ ఇండియా ఫియోలాజికల్ సెమినరీ కళాశాల చాలా గొప్పదని వాక్యాన్ని సరియైన పద్ధతిలో బోధించి మరియు అలాంటి బోధకులను సిద్ధపరచుటలో ముందుంటుందని తెలియజేశారు విద్యార్థులు ఇలాంటి బైబిల్ కాలేజ్ అందుబాటులోనికి తీసుకువచ్చి ఎంతగానో సహాయకరంగా అందించిన స్థానిక రిజిస్టర్ దైవ చిత్తం కి కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన వారు అప్లికేషన్స్ సమర్పించి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు ఇకమీదట క్రమంగా కాలేజీకి హాజరై బైబిల్ ని క్రమబద్ధమైన పద్ధతిలో నేర్చుకుని సమాజానికి ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవలు అందిస్తూ సమాజంలో నైతిక విలువలు పెంపొందింప చేయుటకు తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దైవ సేవకులు పాల్గొన్నారు

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

## - అన్ని ఏర్పాట్లు చేయాలి - కొనుగోలు కేంద్రాల్లో

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12(ప్రజా జ్యోతి)

అవసరమైన వసతులు కల్పించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం సేకరించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి జిల్లాలో జరుగుతున్న వరిధాన్యం కొనుగోళ్ల పురోగతిపై గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు (ఎఫ్‌ఏక్యూ) అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే సేకరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత వివరాలను ట్యాబ్‌లలో త్వరితగతిన నమోదు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం లక్ష్మి హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు మందుల పంపిణీ

కామారెడ్డి రూరల్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి)




గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో కామారెడ్డికి చెందిన లక్ష్మి హాస్పిటల్ బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా లక్ష్మి హాస్పిటల్ వైద్య బృందం గ్రామ ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి తగిన వైద్య సలహాలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు చిన్నపాటి ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.
పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామస్థులకు వారి గ్రామంలోనే వైద్య పరీక్షలు, మందులు అందుబాటులోకి రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీడీవో హెప్సిబా రాణి, పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, లక్ష్మి హాస్పిటల్ ప్రతినిధి శ్రవణ్, గ్రామ కార్యదర్శి సంగీత, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమన్‌పల్లిలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

## నిరుపేదల సంక్షేమం, గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ చింతల కిషన్

ఇందల్వాయి( ప్రజా జ్యోతి) నవంబర్. 12

ఇందల్వాయి మండలంలోని తిరుమన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పేద, నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని గ్రామ సర్పంచ్ చింతల కిషన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి వారి సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు కల్పించడంతో పాటు, ప్రతి వాడకు మంచినీటి సౌకర్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.విద్యార్థులకు ఉన్నత విద్య అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని గుర్తుచేశారు. మండలంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీల సమస్యలు లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే ఎమ్మెల్యే ఆకాంక్ష అని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ చింతల కిషన్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల కిషన్, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.





# అటవీ భూముల సరిహద్దుల్లో అక్రమ కంచెలు

## 9 మందికి అటవీశాఖ నోటీసులు

ప్రజాజ్యోతి, లింగంపేట్ నవంబర్ 12

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి, అయ్యపల్లి, అయ్య పల్లి తండా, గ్రామాలకు చెందిన తొమ్మిది మందికి అటవీశాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. అటవీ ప్రాంతాల సరిహద్దుల్లో ఎలాంటి అనుమతులు లేకుండా కంచెలు ఏర్పాటు చేసినట్లు గుర్తించిన అధికారులు ఈ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా అటవీశాఖ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ అశ్వక్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతాల్లో అక్రమంగా కంచెలు ఏర్పాటు చేయడం వల్ల వన్యప్రాణులు సంచారానికి ఆటంకం కలగడంతో పాటు వాటి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు.అక్రమంగా ఏర్పాటు చేసిన కంచెలను వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో అటవీ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు శ్రీనివాస్, నవ్య, శారద, జీవన్, సుజాత పాల్గొన్నారు.



# ఆరుతడి పంటల సాగుతో రైతులకు మేలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 12

లింగంపేట్: రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా శనగ, పెసర, మినుము వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని ఏవో అనిల్ కుమార్ సూచించారు. లింగంపేట్ మండలం పోల్కంపేట్ గ్రామంలో గురువారం నిర్వహించిన రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.రైతులు పంటల సాగులో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎరువుల కొనుగోలు బిల్లులను భద్రపరుచుకోవాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. అలాగే పశుగ్రాసం సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.14 వేల ప్రోత్సాహకం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివిటి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ నాగరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.



# వరుస దొంగతనాల గుట్టురట్టు!

## మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడిన ఇద్దరు అరెస్ట్

## 29.7 తులాల వెండి ఆభరణాలు, రెండు ఫోన్లు స్వాధీనం

## డీఎస్పీ విఠల్ రెడ్డి వెల్లడి

బాన్సువాడ, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):

తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల ఆటకు బాన్సువాడ పోలీసులు చెక్ పెట్టారు. పట్టణంలోని మూడు ఇళ్లలో జరిగిన చోరీ కేసులను ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 29.7 తులాల వెండి ఆభరణాలు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు.

### సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు

బాన్సువాడ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో అక్టోబర్ 26న రెండు ఇళ్లలో, నవంబర్ 4న హరిజనవాడలో మరో ఇంట్లో దొంగతనాలు జరిగాయి. అర్ధరాత్రి వేళ ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. బాధితుల ఫిర్యాదులతో పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం రంగంలోకి దిగింది. సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

### బస్టాండ్ వద్ద చిక్కిన నిందితుడు

నవంబర్ 11న బాన్సువాడ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న జాదవ్ రాహుల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా మూడు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. దొంగిలించిన సొత్తులో కొంత బోధన్‌కు చెందిన సందీప్‌కు విక్రయించినట్లు, మిగిలిన సొత్తును జుక్కల్ ప్రాంతంలో అమ్మేందుకు వెళ్తున్నట్లు విచారణలో తెలిపాడు.రాహుల్ గతంలోనూ



దొంగతనాలకు పాల్పడి జైలు జీవితం గడిపినట్లు పోలీసులు వెల్లడించారు. జల్సాలు, అప్పుల కారణంగా దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు.

### దొంగ సొత్తు రికవరీ

నిందితుల నుంచి 29.7 తులాల వెండి ఆభరణాలతో పాటు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన జాదవ్ రాహుల్ (సిద్దాపూర్ తాండ, జుక్కల్ మండలం; ప్రస్తుతం భైంసా), కనోజ్వార్ సందీప్ (49, బోధన్)లను రిమాండ్ నిమిత్తం బిచ్కుంద కోర్టులో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

### పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు

ఈ కేసుల ఛేదనలో టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్, ఎస్ఐ శిరీష, క్లైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్, కానిస్టేబుళ్లు పృథ్వీకుమార్, పాండురంగ, సుదర్శన్ రావు కీలకంగా వ్యవహరించారు. వారి కృషిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు.

# రీ సర్వే పనులను వేగవంతం చేయాలి

## రోజువారీ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12(ప్రజా జ్యోతి)

జిల్లాలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతిరోజూ చేపడుతున్న సర్వే పనుల పురోగతిని సమీక్షించాలని, రోవర్ పరికరాల పనితీరు, వాటి వినియోగం, సర్వే బృందాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.జిల్లాలో 70 కాడాస్ట్రల్ రీసర్వే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన అనంతరం వెంటనే సర్వే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామసభలు పూర్తయిన గ్రామాల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 158 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఉండగా, వారిలో 144 మంది తమ సమ్మతిని తెలియజేశారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం 50 సర్వే బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి బృందానికి ఒక లైసెన్స్‌డ్ సర్వేయర్‌ను కేటాయించి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు గ్రామసభలు నిర్వహించిన రీసర్వే గ్రామాల వివరాలు, రోజువారీ పురోగతి, సర్వే బృందాల పనితీరు తదితర అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, సర్వే ల్యాండ్ అధికారి శ్రీనివాస్ ఏవో మసూద్ అహ్మద్, సూపర్డెంట్ లు పాల్గొన్నారు.



# బీజేవైఎం జాతీయ అధ్యక్షులు హేమంగ్ జోషిని సన్మానించిన ఆమంద్ విజయ్ కృష్ణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :

బీజేవైఎం జాతీయ అధ్యక్షులు హేమంగ్ జోషి తెలంగాణ పర్యటనలో భాగంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ నేతృత్వంలో జాతీయ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కో-కోశాధికారి ఆమంద్ విజయ్ కృష్ణ హేమంగ్ జోషిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో యువమోర్చా చేపడుతున్న కార్యక్రమాలు, యువతను సంఘటితం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై చర్చించారు.జాతీయ అధ్యక్షుల మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో యువమోర్చాను మరింత బలోపేతం చేస్తూ యువత సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆమంద్ విజయ్ కృష్ణ తెలిపారు.



# మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ యువతను మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి కాపాడి, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన “నషా ముక్త్ భారత్ అభియాన్ డ్రగ్స్‌కు నో చెప్పండి, జీవితానికి అవును చెప్పండి” అనే నినాదంతో కూడిన అవగాహన పోస్టర్‌ను గురువారం కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ లోజిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను, వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉంటూ చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమష్టిగా కృషి చేసినప్పుడే డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని అన్నారు.సమాజ శ్రేయస్సు కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి,రాష్ట్ర ఎం.సి. సభ్యుడు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు ప్రారంభం

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :

నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల జిల్లా విద్యాశాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి టీఎన్జీవో సభ్యత్వాన్ని సదరు శాఖ ఉద్యోగులకు అందజేసి, టీఎన్జీవో సభ్యత్వం ప్రాముఖ్యతను వివరించి, ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగుల సమస్యలే పరమావధి గా భావిస్తున్న టీఎన్జీవో సంఘం ప్రతి ఉద్యోగికి యెల్లవేళల్లో అందుబాటు ఉంటూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు శివకుమార్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, విద్యాశాఖ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు అశ్విన్ కుమార్, శోభన్,టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, వ్యవసాయ శాఖ ఫోరం జిల్లా కార్యదర్శి గోవర్ధన్, ఆయా శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులు హాజరై టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించారు.



# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి

ఇందల్వాయి, నవంబర్ 12,

(ప్రజా జ్యోతి ):

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచి, పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో ఉన్న కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని తీర్మన్ పల్లి గౌడ సంఘంలో ఇందల్వాయి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దినేష్ కులచారి మాట్లాడుతూ, త్వరలో తెలంగాణలో జరగనున్న భారీ బహిరంగ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నభి గారు రానున్న నేపథ్యంలో, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు నాయిడి రాజన్న, మండల ఇన్చార్జి అధ్యక్షుడు శ్రీనివాస్ జెల్లెల్ల, నల్లవెల్లి సర్పంచ్ కన్నె రాజేందర్, స్టేషన్ తండా సర్పంచ్ జగత్ సింగ్, ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ మఠంల శేఖర్, దిశా కమిటీ మెంబర్ ప్రదీప్ రెడ్డి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి తన్నీరు వాసు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సాయికృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు మహేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు కిషన్, సందీప్ గౌడ్, నాయకులు శ్రావణ్, అశోక్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పల్లి తండాలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 12

లింగంపేట: మండలంలోని అయ్యప్పల్లి తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత ఫుల్ సింగ్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని తెలిపారు.తండా అభివృద్ధికి, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల మంజూరుకు కృషి చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నాగంపేట్‌లో ఉచిత వైద్య శిబిరం

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 12

ముప్కాల్ ఏజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నాగంపేట్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో నరాల వైద్య నిపుణురాలు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అపర్ణ గైని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వివిధ రకాల వ్యాధులకు సంబంధించి వైద్య సలహాలు అందించారు.అనంతరం అవసరమైన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి గంగాధర్, పంచాయతీ కార్యదర్శి మంచిర్యాల కవిత, వైద్య సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రెంజర్ల విద్యార్థి ఎంపిక

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 12

ముప్కాల్ మండలంలోని రెంజర్ల గ్రామ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి వి. విష్ణ్ణు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు సంగారెడ్డిలో నిర్వహించనున్న అండర్-14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో విష్ణ్ణు పాల్గొననున్నాడు.విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్కుల రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు పేగడ హరీష్‌తో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.




# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకుడు

ప్రజాజ్యోతి,లింగంపేట్ నంబర్ 12

లింగంపేట: మండలంలోని కోర్పోల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు ఖలీమ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నూతనంగా పార్టీలో చేరిన ఫరాజ్ ఖలీమ్‌కు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధి, బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఫతియొద్దీన్, ఫిరోజ్, విష్ణు, సందీప్, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :

ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిజామాబాద్ నగరంలో ఖిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి విలీనం పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని, ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయాలనే ప్రతిపాదనను పునఃపరిశీలించాలన్నారు. విలీనం పేరుతో ప్రభుత్వ జూనియర్ ఈకళాశాలల ప్రత్యేక ఉనికికి, ఇంటర్మీడియట్ అధ్యాపకుల పోస్టులకు, విద్యార్థుల విద్యా అవకాశాలకు నష్టం కలిగే ప్రమాదం ఉందనీ,?ముఖ్యంగా గ్రామీణ,పేద,?సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలపై ఆధారపడి ఉన్నారన్నారు. ఈ వ్యవస్థ బలహీనపడితే పేద విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనీ, విద్యను ప్రైవేటీకరించి కార్పొరేట్ విద్యా సంస్థలకు మేలుకూర్చే విద్యా వ్యతిరేక విధానాలను రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకొస్తున్నారని, నూతన జాతీయ విద్యా విధానం 2020ను ఒకవైపు వ్యతిరేకిస్తూ మరొకవైపు తెలంగాణలో అమలు చేస్తా అనటం సరైనది కాదని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలనీ, ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్, నాయకులు బోస్, రమేష్, సంతోష్, వంశీ, ప్రసాద్ ,వేణు తదితరులు పాల్గొన్నారు.




# శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 12

లింగంపేట: మండల కేంద్రంలోని ప్రాచీన శైవక్షేత్రమైన శ్రీ రామేశ్వరాలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఆలయ గర్భగుడిలోని శివలింగంపై సూర్యకిరణాలు నేరుగా ప్రసరించడంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, శివారాధనలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శివలింగంపై సూర్యకిరణాలు పడటంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



# కోటగల్లి పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్ బుక్స్ అందజేత

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :

పదవి విరమణ పొందిన జిపిఎస్ కోట గల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ చందర్ గైక్వాడ్ గురువారం పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, బుక్స్ అందజేశారు. ఉద్యోగ విరమణ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పుస్తకాలు అందజేసి ప్రోత్సహించారు. సమయం వృధా చేయకుండా క్రమశిక్షణతో కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసన్న, లక్ష్మి, మమత, సౌందర్య, సంతోష్, నందిని ఉన్నారు.



# 13 ఏళ్లయినా చెరగని చెల్లి జ్ఞాపకాలు

## భావోద్వేగానికి గురైన అన్నయ్య చిన్న నరసయ్య

ఇందల్వాయి మండలంలో విషాద స్మరణ

చెల్లి నవిత జ్ఞాపకాలతో భావోద్వేగంలో కుటుంబ సభ్యులు

ఇందల్వాయి, నవంబర్ 12,

(ప్రజా జ్యోతి):



ఇందల్వాయి గ్రామానికి చెందిన తొగరి నవిత మరణించి నేటికి 13 సంవత్సరాలు గడిచినా, ఆమె జ్ఞాపకాలు కుటుంబ సభ్యుల హృదయాల్లో నేటికీ సజీవంగానే ఉన్నాయని ఆమె అన్నయ్య తొగరి చిన్న నరసయ్య భావోద్వేగానికి గురయ్యారు ఈ సందర్భంగా చిన్న నరసయ్య మాట్లాడుతూ... తమ చెల్లి నవితను తల్లిదండ్రులు, అన్నదమ్ములు ఎప్పటికీ మరిచిపోలేమని కన్నీటిపర్యం తమయ్యారు. 13 సంవత్సరాలు గడిచినా నిన్ననే జరిగినట్లుగా ఆమె జ్ఞాపకాలు కళ్లముందు కదలాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నలు నరసయ్య, నవీన్, వదినలు, తల్లి భూలక్ష్మి ప్రతి ఒక్కరూ నవితను ప్రతిరోజూ గుర్తు చేసుకుంటూనే ఉంటారని తెలిపారు. తమ కుటుంబంలో ఆమె లేని లోటు ఎవరూ తీర్చలేనదని, తిరిగి ఆమెను తీసుకురాలేకపోయినా, ఆమెతో గడిపిన మధుర జ్ఞాపకాలు మాత్రం తమ మధ్య ఎప్పటికీ నిలిచిపోతాయని చిన్న నరసయ్య భావోద్వేగంగా పేర్కొన్నారు.

# నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనుల నిర్మాణాలను పూర్తి చేయాలి

## ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి - కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష

నిజామాబాద్, నవంబర్ 12 :



బోధన్ పట్టణ అభివృద్ధి పనులపై ఆర్డీఓ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు ఉద్దేశించిన పనుల ప్రగతిని, అమృత్ పథకం, టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఉద్దేశించిన అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని, నిర్దేశిత గడువు లోపు నాణ్యతతో పూర్తి చేసేలా నిశిత పర్యవేక్షణ జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరా పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పైప్ లైన్ల మరమ్మతులు, లీకేజీలను అరికట్టడం, ట్యాంకుల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని అన్నారు. బోధన్ మున్సిపల్ పట్టణం పరిధిలో కుళాయిల ద్వారా రోజు విడిచి రోజు నీటిని అందిస్తున్నందున నీటి సరఫరా సమయాన్ని గంట పాటు కొనసాగించాలని సూచించారు. రానున్న రోజుల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అవసరమైతే వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకుని నీటి సరఫరా చేసేందుకు వీలుగా ప్రైవేటు బోర్లను గుర్తించాలన్నారు. బోధన్ మున్సిపల్ కార్యాలయ నూతన భవన సముదాయం నిర్మాణానికి టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డు నిర్వహణ, బయో మైనింగ్ సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఇతర ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను మైల్ స్టోన్ ప్రకారం జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని, ప్రతి స్కూల్లో.తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండాలన్నారు. సమీక్షా సమావేశంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మా శరత్ రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ విజయ కుమారి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఆర్ అండ్ బీ ఎస్.ఈ అజ్మీరా రాము, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సాలూర:**

మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం మండల పర్యటనలో భాగంగా ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరగా, ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి ప్రస్తుతం ఉన్న వైద్య సదుపాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆసుపత్రి భవనానికి సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# రాఘవపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు మార్కౌట్

**అర్హులైన పేదలకు సొంతింటి కల సాకారం దిశగా అడుగులు**

**కామారెడ్డి రూరల్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మార్కౌట్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు చేపడుతున్న చర్యల్లో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల స్థలాలను పరిశీలించి మార్కౌట్ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణంలో సహకరిస్తామని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు మార్కౌట్ ఇవ్వడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవిలత, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు మంద పోచవ్వ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శేఖర్, నరేష్, రేవతి, రాజమణి, సునీత, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 12**



నిజమాబాద్ జిల్లా భీంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒక వ్యక్తికి ఆర్మూర్ రెండవ న్యాయస్థానం మూడు రోజుల జైలు శిక్ష విధించిందని ఎస్సై ఎం చిరంజీవి తెలిపారు.ఈ సందర్భంగా భీంగల్ పోలీసులు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. వాహనదారులు ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భీంగల్ ఎస్సై చిరంజీవి తెలిపారు

# అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ఉదయం 9 గంటలకే కేంద్రాలు తెరవాలి..

చిన్నారుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి

పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి..

ప్రభుత్వం అందించే వస్తువులు ప్రతి చిన్నారికి చేరాలి

- సూపర్వైజర్ పద్మజ





**కామారెడ్డి రూరల్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి)**

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి కేంద్రాన్ని నిత్యం సక్రమంగా నిర్వహించాలని అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ సిబ్బందికి స్పష్టం చేశారు. కామారెడ్డి మండలంలోని కోటాలపల్లి, లింగయ్యపల్లి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేసి సిబ్బంది పనితీరు, చిన్నారుల హాజరు, భోజన సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారుల హాజరు శాతం పెంచేందుకు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ పిల్లలు కేంద్రాలకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత అంగన్వాడీ సిబ్బందిపై ఉందన్నారు. ఉదయం వేళ ఆయమ్మలు చిన్నారుల ఇళ్లకు వెళ్లి వారిని కేంద్రాలకు తీసుకురావాలని, ఉదయం 9 గంటలకల్లా కేంద్రాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలని ఆదేశించారు.చిన్నారులకు నాణ్యమైన భోజనం.. ప్రభుత్వం అందించే వస్తువులు ప్రతి ఒక్కరికీ అందాలి! ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర వస్తువులను అర్హులైన చిన్నారులకు సక్రమంగా అందజేయాలని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు వారి వయస్సుకు తగిన విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. కేవలం భోజనం పెట్టడమే కాకుండా చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెంచేలా బోధన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలు సక్రమంగా అందితే తల్లిదండ్రుల్లో నమ్మకం పెరిగి పిల్లలు ప్రతిరోజూ కేంద్రాలకు హాజరవుతారని పేర్కొన్నారు.పాఠశాలలు బంద్ అయితే అంగన్వాడీలు కూడా బంద్ చేయడమేమిటి?కొన్ని ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలలు మూసివేసినప్పుడు అంగన్వాడీ కేంద్రాలను కూడా మూసివేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను పాఠశాలలతో సంబంధం లేకుండా నిబంధనల ప్రకారం నిరంతరం నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి తమ దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యాలని, ఆ లక్ష్యాలను నెరవేర్చేలా ప్రతి అంగన్వాడీ ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజతో పాటు సురేఖ, కనకలక్ష్మి, వినోద తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రీ సర్వేపై రెవెన్యూ అధికారుల ప్రత్యేక దృష్టి..

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన తహసీల్దార్ ప్రశాంత్ కుమార్**

**వర్ని:**

భూ భారతి కార్యక్రమంలో భాగంగా వర్ని మండల పరిధిలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు రీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కూనిపూర్ గ్రామంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను మండల తహసీల్దార్ ప్రశాంత్ కుమార్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించిన ఆయన, ఇప్పటివరకు చేపట్టిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల హద్దులను ఖచ్చితంగా గుర్తించి, సర్వే ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ శ్యామ్ కుమార్, జీపీఓ భీమేష్, సర్వేయర్ చంద్రయ్యతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ఢీకొని గొర్రె మృతి

**రూ.20 వేల నష్టం పరిహారం చెల్లించాలని యజమాని వేడుకోలు**

**బోధన్:**



మండలంలోని కల్దుర్కి, కండ్గావ్ గ్రామాల పరిధిలో ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వడంతో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్నారు. అయితే కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు అతివేగంగా వాహనాలు నడుపుతుండటంతో మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ క్రమంలో ఇసుక ట్రాక్టర్ ఢీకొని మచ్చందర్ నాథ్‌కు చెందిన సుమారు రూ.20 వేల విలువైన గొర్రె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రె మృతితో తనకు రూ.20 వేల నష్టం వాటిల్లిందని, సంబంధిత ట్రాక్టర్ యజమాని నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. అంతేకాక కొందరు డ్రైవర్లు లైసెన్సులు లేకుండా వాహనాలకు సరైన పత్రాలు లేకుండా ఇన్సూరెన్స్ లు లేకుండా కూడా నడుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక ట్రాక్టర్ల వేగ నియంత్రణపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నర్సన్న పల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ

అంగరంగ వైభవంగా శ్రీ శరభేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం!

రెండురోజుల పాటు భక్తిపారవశ్యంలో గ్రామం.. శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి పోటెత్తిన భక్తజనం

వేదమంత్రాలు.. మంగళవాయిద్యాలు..

స్వామివారి ఊరేగింపు..

భక్తులకు మహా అన్నదానం

**కామారెడ్డి రూరల్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి మండలం నర్సన్న పల్లి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామంలో కొలువుదీరిన శ్రీ శరభేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు రెండురోజుల పాటు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవంబర్ 11, 12 తేదీల్లో జరిగిన ఈ మహోత్సవాలు భక్తుల జయజయధ్వానాలు, హరహర మహాదేవ నామస్మరణల మధ్య కన్నుల పండువగా ముగిశాయి. ఈ వేడుకలతో నరసన్నపల్లి గ్రామం శివనామస్మరణతో మార్మోగగా, గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**విద్యుత్ దీపాల వెలుగుల్లో శోభాయమానంగా ఆలయం.. ప్రత్యేక పూజలతో భక్తుల సందడి**

వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, సుందరమైన పూల అలంకరణలతో అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రెండు రోజులపాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తూ స్వామివారికి విశేష అలంకరణలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తుల కోలాహలం మధ్య వైభవంగా నిర్వహించడంతో గ్రామ వీధులన్నీ పండుగ వాతావరణాన్ని తలపించాయి.

**శివపార్వతుల కల్యాణ మహోత్సవం..**



**భక్తిపారవశ్యంలో నర్సన్న పల్లి**

ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కల్యాణ వేడుకను తిలకించేందుకు నర్సన్న పల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణ మహోత్సవ సమయంలో ఆలయ ప్రాంగణం హరహర మహాదేవ, శంభో శంకర నామస్మరణలతో మార్మోగింది. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శివపార్వతుల కల్యాణాన్ని కనులారా వీక్షించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

**భక్తులకు మహా అన్నదానం.. సేవాభావంతో ఏర్పాట్లు**

మహోత్సవాలకు విచ్చేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేసి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. భక్తులకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సేవాభావాన్ని చాటిచెప్పేలా



అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషంగా నిలిచింది.

**ఐక్యతకు ప్రతీకగా ఆలయ వార్షికోత్సవం..**

**గ్రామంలో పండుగ వాతావరణం**

శ్రీ శరభేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకలు గ్రామ ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చాయి. భక్తి, భజన, పూజలు, కల్యాణోత్సవం, అన్నదానం వంటి కార్యక్రమాలతో రెండురోజుల పాటు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయ అభివృద్ధికి, భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు గ్రామస్తులు, భక్తులు తమవంతు సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు. ఈ మహోత్సవాలు భక్తుల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచాయి.

**పాల్గొన్న ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు**

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్రాజయ్య, కార్యదర్శి రాసమల్ల శ్రీను, కోశాధికారి ధ్యాప హనుమాన్లు, గ్రామ సర్పంచ్ రాసమల్ల రవి, ఉపసర్పంచ్ ధ్యాప రాజశేఖర్, సలహాదారులు ధ్యాప రాజు, అంజయ్య, నర్సింలు, చందన రమేష్, రామ్ రెడ్డి, వడ్డే బాలయ్య, ఏలూరి నర్సింలు, సంగిశెట్టి నరసింహులు, చిదుర భూపాల్ రెడ్డి, ధ్యాప శ్రీనివాస్, అల్లే సంతోష్, రాసమల్ల భూమయ్య, ఏలూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ముదిరాజ్ రౌండ్ మీటింగ్ టేబుల్ సమావేశం

**- కొరివి నర్సింలు జిల్లా కార్యదర్శి**

**కామారెడ్డి ప్రతినిధి, రామ్మూర్తి నవంబర్ 12 (ప్రజా జ్యోతి)**



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల్ లో 15 న జిల్లాలో ముదిరాజ్ మీటింగ్ రౌండ్ టేబుల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ముదిరాజ్ సోదరులు ముందుగానే ఎవరు రౌండ్ టేబుల్ మీటింగ్ కు రావాల్సి ఉంటుంది. అందరూ కామారెడ్డికి 15న సమావేశంలో చర్చించాల్సిన అంశాలు మనకు రావలసిన హక్కుల పోరాటానికి రౌండ్ టేబుల్ మీటింగ్ ఉన్నందున రాష్ట్రం నుండి పిలుపు మేరకు జిల్లాలో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉన్నందున ప్రభుత్వం మనకు రావాల్సిన ప్రతి విషయాన్ని రౌండ్ టేబుల్ మీటింగులో ప్రతి ఒక్కరికి అవగాహన తెలియజేయడం జరుగుతుంది.ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు తెలిపారు రాష్ట్ర పిలుపుమేరకు రౌండ్ టేబుల్ మీటింగ్ ఉన్నందున ముదిరాజ్ సోదరులు జిల్లా నాయకులు మండల నాయకులు 10:30కు రౌండ్ టేబుల్ మీటింగ్ ఉన్నందున ప్రతి ఒక్కరు రావాలని కోరనైనది.

# భూముల రీసర్వేను వేగవంతం చేయాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠి

## మాదాపూర్, వెల్గటూర్ లో రీసర్వే ప్రక్రియ పరిశీలన

**నిజామాబాద్, నవంబర్ 12 :**

రైతులు, భూ యజమానుల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జక్రాన్పల్లి మండలం మాదాపూర్, మెండోరా మండలం వెల్గటూర్ లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, రోవర్ సహాయంతో సర్వే నిర్వహిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కాగా పాటిస్తూ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు, పట్టాదార్లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ప్రతిరోజు సగటున 30 ఎకరాల చొప్పున సర్వేను నిర్వహిస్తూ, వేగవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే, తమ దృష్టికి తేవాలన్నారు. రీ సర్వే వేగవంతానికి అదనంగా అవసరమైన రోవర్ యంత్రాలను సమకూరుస్తామని అన్నారు. రీ సర్వే ప్రక్రియ నిర్వహణలో అలసత్వానికి తావిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. భూమి హద్దుల వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ హద్దు, ప్రభుత్వ భూమి, పట్టా భూములకు సంబంధించిన పూర్తి వివరాలు రీసర్వే ఆధారంగా పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే అనంతరం గ్రామ సభలు నిర్వహిస్తూ, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వేగంగా పరిష్కరించాలన్నారు. రీసర్వే విషయంలో రైతులకు, భూ యజమానులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.



నిజామాబాద్, నవంబర్ 12 :

రైతులు, భూ యజమానుల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జక్రాన్పల్లి మండలం మాదాపూర్, మెండోరా మండలం వెల్గటూర్ లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, రోవర్ సహాయంతో సర్వే నిర్వహిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కాగా పాటిస్తూ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు, పట్టాదార్లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ప్రతిరోజు సగటున 30 ఎకరాల చొప్పున సర్వేను నిర్వహిస్తూ, వేగవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే, తమ దృష్టికి తేవాలన్నారు. రీ సర్వే వేగవంతానికి అదనంగా అవసరమైన రోవర్ యంత్రాలను సమకూరుస్తామని అన్నారు. రీ సర్వే ప్రక్రియ నిర్వహణలో అలసత్వానికి తావిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. భూమి హద్దుల వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ హద్దు, ప్రభుత్వ భూమి, పట్టా భూములకు సంబంధించిన పూర్తి వివరాలు రీసర్వే ఆధారంగా పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే అనంతరం గ్రామ సభలు నిర్వహిస్తూ, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వేగంగా పరిష్కరించాలన్నారు. రీసర్వే విషయంలో రైతులకు,భూ యజమానులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

# సొసైటీ అభివృద్ధికి పాలకవర్గాలు కృషి చేయాలి - పి.సుదర్శన్ రెడ్డి

- లాభాల బాటలో సొసైటీల మనుగడ సాగాలి..
- రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సేవలందించాలి

**సాలూర:**

సొసైటీ అభివృద్ధితో పాటు రైతుల అభ్యున్నతికి నూతన పాలకవర్గాలు ప్రత్యేక కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. గురువారం సాలూర మండల కేంద్రంలోని పెరిక సంఘ భవనంలో నిర్వహించిన సాలూర పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహకార సంఘ నిబంధనలకు అనుగుణంగా రైతులకు మెరుగైన సేవలందిస్తూ సొసైటీలను లాభాల బాటలో నడిపించాలని కోరారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. నూతన చైర్మన్ అల్లె రమేష్ మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి సహకారంతో సొసైటీ పరిధిలోని రైతులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా పల్లె జనార్ధన్, నూతన పాలకవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాని, జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, ఏఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి ఏటీఎంలో చోరీకి యత్నం

- సీసీ కెమెర చోరీ
- గంటల వ్యవధిలో చేదన
- నిందితుడిని పట్టుకున్న కామారెడ్డి పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి)**

జేపీఎన్ రోడ్డులోని ఎస్బీఐ ఏటీఎంలో నగదు చోరీకి యత్నం. గుర్తుపట్టకుండా ఉండేందుకు ముందుగానే సీసీ కెమెరాల చోరీ.ఇనుప రాడ్‌తో ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి నగదు దొంగిలించే ప్రయత్నం.భద్రతా అలారం మోగడంతో పరారీ.నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్, చోరీ చేసిన సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్ స్వాధీనం.కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తేది 11.11.2026న రాత్రి సుమారు 1 గంట సమయంలో కామారెడ్డి పట్టణంలోని జేపీఎన్ రోడ్డులో ఉన్న ఎస్బీఐ ఏటీఎం కేంద్రంలోకి గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించాడు. ముందుగా తనను ఎవరూ గుర్తించకుండా ఉండాలనే ఉద్దేశంతో ఏటీఎం కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తొలగించినాడు తర్వాత తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి అందులోని నగదును దొంగిలించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమములో ఏటీఎం భద్రతా నిఘా వ్యవస్థ ద్వారా అలారం మోగడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో, కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టాయి. దర్యాప్తులో భాగంగా పోలీసులు సేకరించిన సాంకేతిక ఆధారాలు, సమాచారం మేరకు కామారెడ్డి పట్టణంలోని బ్యాండ్ షాపులో పనిచేస్తున్న వ్యక్తి నిందితుడిగా గుర్తించారు.

### కేసు వివరాల్లోకి వెళితే..

మహారాష్ట్రలోని పర్భణి జిల్లాకు చెందిన మహేష్ జ్ఞానోబా బిందే (33), కామారెడ్డిలోని వాల్మీకి బ్యాండ్ షాప్ యందు బ్యాండ్ వాయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతను, ఒక వ్యక్తి వద్ద తీసుకున్న రూ.10 వేల అప్పు తీర్చడానికి ఏటీఎం లోని నగదు చోరీకి పథకం వేశాడు. 11వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఇనుప రాడ్‌తో ఏటీఎం కేంద్రంలోకి ప్రవేశించాడు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ముందుగా అక్కడున్న సీసీ కెమెరాలను తొలగించి తన వెంట తీసుకెళ్లాడు. అనంతరం ఏటీఎం యంత్రాన్ని పగలగొట్టి నగదు దోచుకునేందుకు ప్రయత్నించగా, ఒక్కసారిగా సెక్యూరిటీ అలారం మోగడంతో భయపడిపోయి డబ్బు తీసుకోకుండానే అక్కడి నుంచి పరారయ్యాడు. నేరం అనంతరం పోలీసులకు అనుమానం రాకుండా కామారెడ్డిలోనే ఉండిపోయిన నిందితుడిని గుర్తించి తన గ్రామానికి పారిపోయేందుకు రైల్వే స్టేషన్‌కు వద్దకు వెళ్ళగా గంటల వ్యవధిలోనే కామారెడ్డి పట్టణ పోలీసులు పాటుకున్నారు. నిందితుడి వివరాలు మహేష్ జ్ఞానోబా బిందే (33)పర్భణి జిల్లా, మహారాష్ట్ర, ప్రస్తుత నివాసం వాల్మీకి బ్యాండ్ షాపు, కామారెడ్డి పట్టణం.




**నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు**

1.నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్ 2. ఏటీఎం కేంద్రం నుండి తొలగించి ఎత్తుకెళ్లిన సీసీ కెమెరాలు. 3. మొబైల్ ఫోన్ నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టు యందు ప్రవేశపెట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుడికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా విధులు నిర్వహించిన కానిస్టేబుల్ నర్సింలు, హోంగార్డు మోహన్ రెడ్డిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రయాణికుల ఫోన్లే లక్ష్యంగా దొంగతనాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి కొత్త బస్టాండ్‌లో ప్రయాణికుల ఫోన్లే లక్ష్యంగా దొంగతనాలు 15 ఏళ్ల మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకొని మొబైల్ ఫోన్ల దొంగతనాలు.వెనుక నుంచి దాడి చేసి, బెదిరించి మొబైల్ ఫోన్లను లాక్కున్న బాలుడు.గతములో హైదరాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లోనూ ఇదే తరహా దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడి.వద్ద నుంచి 2-మొబైల్ ఫోన్లు స్వాధీనం.కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,ఈ నెల 8వ తేదీన కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద ఇద్దరు ప్రయాణికులను లక్ష్యంగా చేసుకొని ఒకరి ఫోన్ దొంగిలించగా, మరొకరిని కొట్టి బెదిరించి అతని పోకో ఎం3 ఫోన్‌ను లాక్కొని నిందితుడు పరారయ్యాడు అని పిర్యాదు రాగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినారు.
ఇట్టి కేసులో సీసీటీవీ కేమరాలు పూర్తిగా పరిశీలించి కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద ప్రయాణికుల మొబైల్ ఫోన్లను దొంగిలిస్తూ, బెదిరించి ఫోన్లను బలవంతంగా లాక్కుంటున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలుడిని కామారెడ్డి పట్టణ పోలీసులు గుర్తించి పట్టుకోవడం జరిగింది. సిసిఎల్ ను జేజేబి ముందు హాజరు పరచడం జరుగుతుంది.
విచారణలో గతములో కూడా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ మరియు పరిసర ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకొని మొబైల్ ఫోన్లు దొంగిలించి, తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు ప్రస్తుత విచారణలో వెల్లడైంది. స్వాధీనపు వివరాలు రెండు మొబైల్ ఫోన్లు



# కృష్ణాజివాడిలో జాతీయ దేవాలయ ప్రవేశ దినోత్సవం

## - ఘనంగా నిర్వహణ దేవుడు అందరివాడు - దేవాలయం అందరిది తుమ్మ రామచంద్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి)**

కృష్ణాజివాడి, నవంబర్ 12 కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో గురువారం జాతీయ దేవాలయ ప్రవేశ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని కులాల ప్రజలు కలిసికట్టుగా దేవాలయంలో కి ప్రవేశించి శివునికి అభిషేకం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తుమ్మ రామచంద్రం మాట్లాడుతూ,1936 నవంబర్ 12న అప్పటి ట్రావెన్‌కోర్ సంస్థాన మహారాజు చితిర తిరునాళ్ బలరామ వర్మ దేవాలయ ప్రవేశ ప్రకటన జారీ చేశారని తెలిపారు. దీని ద్వారా సంస్థానంలోని హిందూ దేవాలయాల్లో కులభేదాలు లేకుండా అందరికీ ప్రవేశం కల్పించారని, ఆ చారిత్రక సంఘటనకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. సాధుసంతులు, భక్తులు, సంఘ సంస్కర్తల కృషి, ప్రజా ఉద్యమాలు, సామాజిక, ఆధ్యాత్మిక చైతన్యం వల్లే ఆలయ ప్రవేశ హక్కు సాధ్యమైందన్నారు. అయినా నేటికీ అక్కడక్కడ కులవివక్ష కొనసాగడం బాధాకరమని, కేవలం కులం ఆధారంగా దళితులకు ఆలయ ప్రవేశాన్ని నిరాకరించడం ధర్మవిరుద్ధమని, ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమానత్వపు హక్కును కల్పించిందని, ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిషేధించిందని, ఆర్టికల్ 25(2)(బి) హిందూ మత సంస్థలను అన్ని వర్గాలకు తెరిచేలా చట్టాలు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చిందని తెలిపారు.దేవాలయం భగవంతుని దర్శనం కోసం ఏర్పడిన పవిత్ర స్థలమని, ఆ అవకాశం ప్రతి ఒక్కరికీ ఉండాలని అన్నారు. అన్ని బస్తీలు, గ్రామాల ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావంతో ప్రతి పండుగను కలిసి జరుపుకున్నప్పుడే హిందూ సమాజంలో ఐక్యత, సమరసత బలపడతాయని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 12 మంది దళిత సోదరులు, ఐదుగురు దళిత సోదరీమణులు సహా అన్ని వర్గాలకు చెందిన సుమారు 70 మంది సామూహికంగా దేవాలయంలోకి ప్రవేశించి శివునికి అభిషేకం నిర్వహించడం విశేషం. "దేవుడు అందరివాడు, దేవాలయం అందరిది" అనే సమానత్వ సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.తన ప్రసంగంలో రామచంద్రం ముగ్గురు మహనీయుల జీవిత విశేషాలను వివరించారు నందనార్ తమిళనాడుకు చెందిన గొప్ప శివభక్తుడు, 63 నాయనార్లలో ఒకరు. కులవివక్షతో ఆలయ ప్రవేశానికి అడ్డంకులు ఎదురైనా, అచంచల భక్తితో చిదంబరం నటరాజ స్వామి దర్శనం పొందారు.ఉడిపి కనకదాసు భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడు పడమటి వైపు తిరిగి దర్శనమిచ్చాడని భక్తుల విశ్వాసం. నేటికీ ఉడిపి శ్రీకృష్ణుడు పడమటి ముఖంగానే దర్శనమిస్తున్నాడు.బసవేశ్వరుడు 12వ శతాబ్దానికి చెందిన గొప్ప సంఘ సంస్కర్త. కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి, "కాయకమే కైలాసం" సందేశంతో శ్రమకు గౌరవం, ప్రతి మనిషికి సమానత్వం ఉండాలని బోధించారు.ఈ ముగ్గురి జీవితాలు భక్తికి కులభేదాలు అడ్డుకావని, భగవంతుని ముందు అందరూ సమానమేనని చాటుతున్నాయన్నారు. సమాజంలో కులవివక్షకు తావులేకుండా మానవత్వం, సమానత్వం, సోదరభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమలత రామరాజు, ఉపసర్పంచ్ గడీల రాజశేఖర్, సామాజిక సమరసత వేదిక ఇందూర్ విభాగ్ సంయోజక్ సంగన్నగారి బాల్ రాజ్ గౌడ్, ఉపాధ్యక్షులు బిక్కనూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి భూంపల్లి భూపాల్, సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్ రావు, బస్తీ ప్రముఖ్ సంగి రాజేందర్, కళా విభాగం కన్వీనర్ భాను ప్రసాద్, గ్రామస్థులు సాయి రెడ్డి తదితరులతో పాటు వివిధ కులాలకు చెందిన సుమారు 70 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967